చూసుకు సందేహించిందికానీ మళ్ళీ సద్దు కుంది. "పోన్లే దేవికలానో. జమునలానో వున్నాకదా. ఇప్పుడు— ఏంచేస్తాం" అని. అంతే! విజృంభించింది. పిల్లలకి, సుబ్రహ్మణ్యానికీ ఎంత ఇబ్బంది అయినా సరే పూజ మానకూడదు అను కుంది. తను పూజలో వుండగా పైపని చూసేందుకు ఓ పనిపిల్లని పెట్టుకుంది. పూజకి పువ్వులు కావాలి కదా. అందుకని నెలకి అయిదు రూపాయలిచ్చి పువ్వుల వాడిని కుదుర్చుకొంది.

ఈసారి సావిత్రి పూజకేం విఘ్నం రాలేదుగానీ ఓ సందేహం మాత్రం పట్టు కుంది. "పనిపిల్ల గాస్ ఆఫ్ చేసిందో లేదో కాఫీ కలుపుకు తాగేస్తోందేమో. నానిగాడు బాయిలర్ తిప్పలేదు కద— ఆయన విడిచిన బనీనే వేసేసుకున్నారేమో. పువ్వులు మరీ తక్కువ కట్టాడు" — ఇలా మనసు పరిపరివిధాల పోతూ వుంటుందికదా పూజ చేస్తున్నంతసేపూ-అలా పోకుండా వుండా లంటే పూజారిణి ఏం చెయ్యాలిఅని. ఓ రోజు పూజలో కూచుని యిలా ఆలోచిస్తూ 'పూజ సినిమాలో వాణీ జయరాం పాడిన పాట వింటూ, ఆ సీనులో వాణిశ్రీ నటన గుర్తు తెచ్చుకుని ఆనందిస్తూ—మనసు సరి పెట్టుకుంటుంటే నానిగాడు రేడియో బర్ మని తిప్పేశాడు. "కృష్ణా. మనవడివె" అంటూ భానుమతి వొచ్చేసింది. సావిత్రి మనస్సులో మెరుపు మెరిసింది. "అంతే. ఇంక భానుమతిలా అయ్యాకే పూజ చేసు కునే భాగ్యం" అని నిట్టూర్చింది.

—అనూరాధ

# విలువ



"ఏయ్ రిక్షా! ఊర్వశి టాకీస్‌కి వస్తావా ?"

"వస్తానమ్మగోరూ."

"ఎంతిమ్మంటావ్ ?"

'రూపాయిన్నరిప్పించండమ్మా.'

"రూపాయిన్నరా !.... ఏం రానూ పోనూ అనుకున్నావా ? మాదీ ఈ ఊరే. పొరుగూరువాళ్ళం అనుకున్నావేమొ ?"

"అదేంటమ్మగోరూ. అలాగంటరు ? ధరలు ఎలా మండిపోతున్నాయో మీకు తెలీదేంటమ్మా ?.... ఉన్నోరు మీరు అలా గంటే మాబోటి పేదోళ్ళగతి ఎవరు చూస్తా రండమ్మ ?"

"సరేలేవయ్యా.... ధరలువంక చెప్పు కుని ప్రతి ఒక్కడూ తనరేటు పెంచేసు న్నాడు. మొన్నటిదాక. ముప్పావలాకి వచ్చేరిక్షా. ఇప్పుడు రూపాయిన్నర అడగ టానికి న్యాయం ఉండవసరంలేదా ?"

అంటూ, మరో రిక్షా ఆ దరిదాపుల్లో లేక పోవటంతో ఏం చేయటమా అని ఆలో చిస్తూ నుంచుంది సుజాత.

నాకు రిక్షావాడు అడిగిన బేరంలో "రీజనబులిటీ" ఉందనిపించింది. ఎప్పుడో పది రూపాయలు పెడ్తే బస్తా బియ్యం వచ్చాయంటే.... ఇప్పుడూ అలానే కావా లంటే వస్తాయా ? మనదేశంలో పెరుగు తున్న జనాభాతోపాటు-పేదరికం. నిత్యా వసర వస్తువుల ధరలు. అలాగే వ్యక్తుల ఆదాయమూ పెరుగుతూనే వున్నాయి. కానీ ఉత్పత్తి పెరగందే. ఆదాయం పెరిగి మాత్రం ఏం సుఖం? అందుకే అప్పు డెప్పుడో పావలాకి వచ్చే సరుకులు ఇప్పుడు పది పావలాలు ఖర్చుపెడ్తేకాని కొనలేకుండా వున్నాము. అంతేనా. డబ్బున్నవాడి దగ్గర మరింత డబ్బు పేరు కుంటూనే వుంది. అటు పేదోడు గంజి నీళ్ళు త్రాగి బ్రతుకుతున్నాడు. ఇటు ధనికుడు పంచభక్ష్యపరమాన్నాలు భుజిస్తు న్నాడు. ఈ రెండు వర్గాలకు చెందని మధ్య తరగతి కుటుంబీకుడే పచ్చిమంచి నీళ్ళకు కూడా నోచుకోని పరిస్థితి

పినిశెట్టి శ్రీనివాసరావు

ఏర్పడింది. ఏవిటో ఇవన్నీ ఆలోచిస్తుంటే మనసు అదోలా అయిపోతోంది నాకు. ఇంక ఆలోచన్లకు స్వస్తి చెప్పి "సరేలే సుజాతా పద రిక్షా ఎక్కు,ఉన్న ఈ ఒక్క రిక్షా కూడా పోయిందంటే సినిమా టిక్కెట్లు దొరకవు" అన్నాను.

రిక్షా హాలుదాకా వెళ్ళేంతవరకు సుజాత నన్ను సాధిస్తూనే వుంది.

"మీకు బేరాలు ఆడటం చేతకాదండి. మొన్ననొకరోజు యిలాగే కోటగుమ్మం దగ్గర్నుంచి ముప్పై పైసలు ఇస్తే వచ్చే రిక్షాకి. ముప్పావలా ఇచ్చావంది. అసలు మీకు డబ్బు విలువ తెలియదంది. మనం డబ్బులు యెక్కువయిస్తే.ఈ రిక్షావాళ్ళను మనమే పరోక్షంగా పాడుచేస్తున్నామంది. ఎందుకంటే ఈ డబ్బులుపెట్టి. వాళ్ళు త్రాగుడు. జూదం. బ్రాకెట్ మొదలగు వాటికి దుర్వినియోగం చేస్తారట.

సుజాత డబ్బులు యెక్కువ యివ్వనన టానికి యిన్ని కారణాలు వున్నాయా వాటి వెనుక? సుజాతకు యింత ఆలోచనాశక్తి వుందా? నాకు ఆశ్చర్యం వేసింది.

సినిమాహాలు వచ్చింది. రిక్షావాడికి డబ్బులిచ్చి. టిక్కెట్లు తీసుకుందాం అని కౌంటర్ దగ్గరకు వచ్చేసరికి 'హౌస్‌ఫుల్' బోర్డు కనపడింది.

"ఇప్పుడేం చేయటం ? మరో సినిమాకి ట్రై చేద్దామా ?" అన్నాను.



"వద్దండీ.... నాకు ఈ సినిమానే చూడాలనివుంది.... పోనీ బ్లాకులో ఏమైనా దొరుకుతాయేమో ట్రై చేయండి...." సుజాత మాటలు పూర్తికాకముందే.

"సార్.... రెండూముప్పై టిక్కెట్టు.. నాలుగురూపాయలు....కావాలా?" అంటూ చేతిలో టిక్కెట్లు పెట్టుకుని పరుగెత్తుకుంటు వచ్చాడు ఓ పదిహేనేళ్ళకుర్రాడు.

నా అంగీకారం లేకుండానే, తన పర్సులోంచి ఎనిమిది రూపాయలుతీసి, ఆ కుర్రాడి దగ్గర్నుంచి రెండు టిక్కెట్లు కొనేసింది సుజాత.

కష్టపడి రిక్షా తొక్కేవాడికి ముప్పావలా యెక్కువిస్తే, "బ్రాకెట్" అడి చెడిపోతాడని చెప్పిన సుజాత, బ్లాక్‌లో టిక్కెట్టు బేరం ఆడకుండానే కొనేసిందంటే, అసలు డబ్బు విలువ తెలియంది యెవరికి?




అలహాబాద్ బ్యాంక్ యొక్క పెన్షన్ డిపాజిట్ స్కీమ్ మీ రిటైర్‌మెంట్ అప్పుడు భద్రత నిచ్చేదిగా ప్లాన్ చేయబడినది.

ఈ పెన్షన్ డిపాజిట్ స్కీమ్ భద్రతగల రిటైర్‌మెంట్‌ను ప్లాన్ చేసుకునేందుకు సహాయపడుతుంది. మీరు ప్రతినెల 10 రూ లేదా దాని గుణిజాల్లోగాని 63 నుండి 120 మాసాల వరకు డిపాజిట్ చేయవలసి ఉంటుంది. అప్పటి నుండి నెలసరి లేదా క్వార్టరు వారీగా ఆదాయాన్ని మీరు తీసుకొనగలరు మీరు కోరినంత కాలం వరకు—మరి మీ అసలు మొత్తం చెదరకుండా ఉంటుంది. మీరు డిపాజిట్ చేయవలసిన పీరియడ్‌ను ఎన్నుకోవచ్చును. కాబట్టి మీరు రిటైర్ అయ్యేటప్పుడు అది పక్వానికి వస్తుంది.

ఈ పట్టిక ప్లాన్ ఎలా పనిచేస్తుందో మీకు తెలియ చేస్తుంది :

| డిపాజిట్ పీరియడ్ (నెలలు) | నెలసరి డిపాజిట్ | నెలవారీ ఆదాయం | క్వార్టరువారీ ఆదాయం | తిరిగి చెల్లించే పెద్ద మొత్తం అకౌంటు మాసివేసేటప్పుడు (బ్యాంకు రూలు ప్రకారం) |
|---|---|---|---|---|
| 63 | రూ. 100/- | రూ. 66.50 (65వ నెలనుండి) | రూ. 207.50 (67వ నెలనుండి) | రూ. 8294/- |
| 84 | రూ. 100/- | రూ. 100 (86వ నెలనుండి) | రూ. 304,00 (88వ నెలనుండి) | రూ. 12157/- |

అదేకాక, మీరు కోరుకుంటే, ఈ నెలసరి ఆదాయంను మీరు ఎన్నుకున్న ఏ బెనిఫిషియరీకైనా పంపించవచ్చును.

వివరాల కొరకు దగ్గరలోనున్న బ్రాంచీని దర్శించండి.

అలహాబాద్ బ్యాంక్
మీ స్వంత బ్యాంకు
(గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు చెందిన సంస్థ)

ULKA-AB-8 TEL